రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 110 | శనివారం 24 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 110 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 24 SATURDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

## కేంద్ర మంత్రి రాజ్ నాథ్ తో నా సమావేశం అద్భుతంగా సాగింది

### ఏపీ సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌ను భారత రక్షణ, ఏరోస్పేస్ రంగాల భవిష్యత్తుకు ఒక మూలస్తంభంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో, ఆయన నేడు ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ముఖ్యంగా రక్షణ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రూపొందించిన సమగ్ర ప్రణాళికపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు.కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిగిన సమావేశం అద్భుతంగా, ఫలవంతంగా సాగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారతదేశాన్ని రక్షణ రంగంలో స్వావలంబన దిశగా నడిపించే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో థీమాటిక్ డిఫెన్స్ హబ్‌ల ఏర్పాటు, డీఆర్‌డీఓ (రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ) అనుబంధ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఉత్కృష్టతా కేంద్రాలు) స్థాపన వంటి ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందు ఉంచినట్లు చంద్రబాబు వివరించారు. వీటితో పాటు, రాష్ట్రంలో వ్యూహాత్మక మౌలిక సదుపాయాల కల్పన, విధానపరమైన నూతన ఆవిష్కరణల ద్వారా రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రోత్సాహకరమైన స్పందన, మద్దతు పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెరుగుతున్న కరోనా కేసులు... తొమ్మిది నెలల శిశువుకు పాజిటివ్

అమరావతి: దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మరోసారి నెమ్మదిగా పంజా విసురుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కర్ణాటక, కేరళ వంటి పొరుగు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగుచూడటంతో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ కూడా అప్రమత్తమైంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో తొమ్మిది నెలల పసికందుకు కరోనా సోకినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. హొస్కోటే ప్రాంతానికి చెందిన ఈ చిన్నారిని అనారోగ్యంతో మొదట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కలాసిపాల్యలోని వాణి విలాస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో మే 22న చిన్నారికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని కర్ణాటక కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హర్ష్ గుప్తా తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రమైన కేరళలోనూ కరోనా కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మే నెలలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 182 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్య ంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల ని, కొవిడ్ నిబంధనలు పాటించాలని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ హెచ్చరించారు. జిల్లాల వారీగా చూస్తే, కొట్టాయం జిల్లాలో అత్యధికంగా 57 కేసులు నమోదు కాగా, ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు బయటపడ్డాయి.

## 'ఆపరేషన్ సిందూర్' ఉగ్రవాదానికి దీటైన జవాబు: అమిత్ షా



న్యూఢిల్లీ : పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి దీటైన జవాబు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.పహల్గాం దాడులతో అన్ని హద్దులూ దాటిన ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించడానికి.. వారి స్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిందన్నారు. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను భారత్ బయటపెట్టడంతో.. ఆ దేశం ఉగ్రవాదులను పోషిస్తుందనే నిజం మరోసారి ప్రపంచానికి తెలిసిందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా కొనియాడిందని షా పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం.. నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం.. త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా అన్నారు. పాక్.. భారత్‌పై క్షిపణులు ప్రయోగించిన సమయంలో దేశాన్ని కాపాడడంలో బీఎస్ఎఫ్ దళాలు ముఖ్యపాత్ర పోషించాయని అమిత్ షా అన్నారు. బంగ్లాదేశ్‌తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్రను అభినందించారు. పాకిస్థాన్ చేస్తున్న తప్పిదాల వల్ల భారత్ అనేక దశాబ్దాలుగా ఉగ్ర సమస్యను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి భారత్ ఉగ్ర దాడులకు గట్టి బదులిస్తోందని అన్నారు. పహల్గాం ఘటన సమయంలో ఉగ్రవాదులు పర్యాటకులను మతం అడిగి మరీ చంపడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు.ఆపరేషన్ సిందూర్‌లో 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని.. వాటిలో 2 వాటి ప్రధాన ఉగ్ర కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. అయితే ఈ దాడిలో పాక్ ప్రజలకు గానీ, సైనిక స్థావరాలకు గానీ ఎటువంటి నష్టం కలిగించలేదని స్పష్టంచేశారు. కానీ పాక్ సైన్యం మాత్రం నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై.. ఉగ్రవాదానికి మద్దతు పలికారని అమిత్‌షా అన్నారు. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసిందని.. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమయ్యిందని తెలిపారు. 1965 నుంచి నేటివరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు దేశం తరఫున నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గడ్చిరోలి ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి



గడ్చిరోలి: మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీస్ స్పెషల్ కమాండో యూనిట్ సీ-60, సీఆర్‌పీఎఫ్ సం యుక్తంగా గడ్చిరోలి జిల్లాలో ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు .కవండే ప్రాంతంలో ఇటీవల ప్రారంభిం చిన ఫార్వార్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్‌వోబీ) సమీపంలో మావోయిస్టులు ఉన్నట్లు అందిన సమాచారం ఆధారంగా గురువా రం మధ్యాహ్నం ఆపరేషన్ నిర్వహిం చినట్లు తెలిపారు. భారీ వర్షం మధ్య దాదాపు 300 మంది సీ-60 కమా ండోలు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించారని.. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మావోయిస్టులు కాల్పు లు జరపడంతో భద్రతా దళాలు సమర్థమ ంతంగా తిప్పికొట్టాయని పేర్కొన్నారు. దాదాపు రెండు గంటల పాటు కాల్పుల అనంతరం భద్రతాదళాలు గాలించగా నలుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో కొన్ని తుపాకులు, వాకీటాకీ, నక్సల్ సాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీ సులు వెల్లడించారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో ని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఎన్‌కౌం టర్‌లో మావోయిస్టు అగ్రనేతతో పాటు 27మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే.

## మాకు అర్థం కాలేదనుకున్నారా?: సజ్జల భార్గవరెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగానికి గతంలో కన్వీనర్‌గా వ్యవహరించిన సజ్జల భార్గవరెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.ఢిల్లీలో ఈ కేసుకు సంబంధించిన విచారణ సందర్భంగా, సజ్జల భార్గవరెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే, ఆయన అరెస్టు కాకుండా రెండు వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఈ రెండు వారాల వ్యవధిలోగా సంబంధిత ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు సూచించింది.ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం సజ్జల భార్గవరెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన పెట్టిన సోషల్ మీడియా పోస్టుల విషయంలో తీవ్ర అభ్యంతరాలను నమోదు చేసింది. "మీరు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదని భావిస్తున్నారా? ఏ ఉద్దేశంతో ఆ పోస్టులు పెట్టారో మేము గ్రహించలేమని అనుకుంటున్నారా? ఆ పోస్టులు సహించరాని విధంగా ఉన్నాయి" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది.తప్పు ఎవరు చేసినా అది తప్పేనని, అలాంటి చర్యలను వ్యవస్థ ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించదని, తప్పకుండా శిక్షిస్తుందని స్పష్టం చేసింది. "సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే కేసుల్లో అంత తేలిగ్గా బెయిల్ లభిస్తుందని ఆశించవద్దు. ఒకవేళ అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తారు" అని సుప్రీంకోర్టు తీవ్ర స్వరంతో హెచ్చరించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా వినియోగంపై బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.



## టీటీడీ 'డయల్ యువర్ ఈవో' మే 24న.. భక్తులు నేరుగా ఈవోతో మాట్లాడే అవకాశం



తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తులతో నేరుగా మాట్లాడేందుకు మరోమారు వేదికను సిద్ధం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమ అభిప్రాయాలను, సలహాలను, సమస్యలను నేరుగా టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా ఏర్పాటు చేసిన 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం మే 24, 2025న జరగనుంది. ఈ కార్యక్రమం మే 24వ తేదీ, శనివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నిర్వహిస్తారు. టీటీడీ ఈవో జె. శ్యామలరావు ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, భక్తుల నుండి ఫోన్ ద్వారా అందే సూచనలను, అభిప్రాయాలను స్వీకరిస్తారు. టీటీడీ సేవలు, యాత్రికుల సౌకర్యాలు, ఇతర నిర్వహణాపరమైన అంశాలపై భక్తులు తమ అమూల్యమైన సలహాలను ఈవోకు నేరుగా తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు 0877-2263261 అనే టెలిఫోన్ నంబర్‌కు డయల్ చేసి తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఈ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు కార్యక్రమాన్ని వీక్షించడంతో పాటు, తమ సూచనలను తెలియజేసేందుకు వీలు కలుగుతుందని టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## లిక్కర్ స్కామ్ లో జగన్ జైలుకు వెళ్లడం ఖాయం: ఆదినారాయణరెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర దుమారం రేపుతున్న లిక్కర్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని ప్రభుత్వ విప్, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా, లిక్కర్ స్కాం ఆరోపణలపైనా జగన్ చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఆయన అన్నారు.జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులే ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక దుస్థితికి అద్దం పడుతున్నాయని ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. అయినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని ఆయన తెలిపారు.లిక్కర్ స్కాం కేసులో జగన్ జైలుకు వెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదని ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ భవిష్యత్తులో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఇదే కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి కూడా జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భయంతోనే జగన్ రోజూ మీడియా ముందుకు వచ్చి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఆదినారాయణ రెడ్డి ఎద్దేవా చేశారు.కాగా, లిక్కర్ స్కాం ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇటీవల స్పందించిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కాం పేరిట ప్రభుత్వం బేతాళ కథలు చెబుతోందని, అక్రమ కేసులు బనాయించి, అరెస్టులతో కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. విద్యుత్ నుంచి ఇసుక వరకు ప్రతీ విషయంలోనూ అవినీతి జరుగుతోందని, ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జగన్ ఆరోపించారు.

రాయల్ జర్నలిజం ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

# జన్మదినం సందర్భంగా ఇచ్చిన హామీ నెరవేర్చిన వేగేశన

## సుబ్బారెడ్డి పాలెం గ్రామంకు సొంత నిధులతో వంతెన





రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 23 : బాపట్ల నియోజకవర్గం శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో గతం లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు నరేంద్ర వర్మ గ్రామంలో సమస్యలను తెలియచేస్తూ ప్రధాన సమస్యగా ఉన్న వెస్ట్ బాపట్ల ఛానల్ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరగా ఆనాడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే తప్పకుండ వంతెన నిర్మాణం చెప్పడతాము అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పి4 కార్యక్రమంలో భాగంగా నేడు సొంత నిధులు తో సుబ్బారెడ్డి పాలెం గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం వంతెన ఏర్పాటు చేశారు. ఈ వంతెన ఏర్పాటు తో పడమర బాపట్ల పంచాయతీల్లో డంపింగ్ యార్డ్ కి ఎటువంటి సౌకర్యం లేనందువలన ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా డంపింగ్ యార్డ్ కి సుఖమయం అయినది మరియు గతం లో గ్రామస్తులు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా నేడు వారి ఇబ్బందులు అన్ని తిరిపోయాయి అదే విధంగా ఈ వంతెన ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు, గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేశారు, 35 సంవత్సరాల కల నెరవేర్చిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# నేడు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో నల్లబర్లి రైతులతో మంత్రుల ముఖాముఖి

- -ఖరారైన మంత్రులు అచ్చెన్న,గొట్టిపాటి,ఏలూరి పర్యటన
- -పొగాకు రైతుల సమస్యపై ఏలూరి కృషి
- -సురవరపల్లి సమీపంలో పొలాల్లో క్షేత్రస్థాయి పొగాకు పరిశీలన
- -ఎంఎల్.ఎ.పి కంపెనీని సందర్శించనున్న మంత్రులు, ఎమ్మెల్యే ఏలూరి







రాయల్ జర్నలిజం(పర్చూరు) మే 23 : నల్లబర్లి రైతులతో సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ లు పర్యటించనున్నారు. ఎమ్మెల్యే ఏలూరి రైతు సమస్యలను వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. పొగాకు సమస్య పరిష్కారం కోసం గుంటూరులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యం లో కంపెనీలు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలకు మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు పొగాకు పంటను పరిశీలించారు. క్యాబినెట్లో మంత్రుల సబ్ కమిటీ పొగాకు సమస్యపై చర్చించారు. తర్వాత జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పొగాకు సమస్య తీవ్రతను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం పొగాకు సమస్య పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు రైతులు, కంపెనీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పొగాకు కొనుగోలు కార్యాచరణ పై ఈ కమిటీ కీలక నిర్ణయం తీసుకోనుంది.

# అదిరిన అధినాయకుని జన్మదిన వేడుకలు

- భారీగా తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు
- శుభాకాంక్షలతో దద్దరిల్లిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం









రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 23 : శుక్రవారం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ఏరియా ఆసుపత్రి వారి సౌజన్యంతో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో వేగేశన నరేంద్ర వర్మ అభిమానలు రికార్డ్ స్థాయి లో 156 మంది పాల్గొని రక్త దానం చేశారు. వేగేశన నరేంద్ర వర్మ జన్మదినంను పురస్కరించుకొని వేగేశన ఫౌండేషన్ తరపున 25 మంది దివ్యంగులకు ట్రై సైకిల్ పంపిణి చేశారు. అదేవిదంగా ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 70 మంది కి 45,00,000 రూపాయలు విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. జిల్లా అధికారులు, నియోజకవర్గ అధికారులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, జనసేన, బీజేపి పార్టీ ల నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాలుగు మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కమిటీ నాయకులు, పార్లమెంట్ కమిటీ నాయకులు, పార్లమెంట్ అనుభంద కమిటీ నాయకలు, నియోజకవర్గ కమిటీ నాయకులు, అనుబంధ కమిటీ నాయకులు, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని నరేంద్ర వర్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.











# దివ్యాంగుల సంక్షేమం,సమస్యల పరిష్కారం కొరకు వారంలో 3 రోజులు విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 23 : గిరిజన మరియు దివ్యాంగుల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం, స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలోని గిరిజన మరియు దివ్యాంగుల కొరకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన మరియు దివ్యాంగుల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. వేటపాలెంలో 60 మంది యానాది కులానికి చెందిన వారికి ఆలస్యపు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసియున్నారని, ఆధార్ ఎన్రోల్మెంట్ కొరకు కావలసిన డోమి సెల్ ధ్రువీకరణ పత్రాలు కోరుతూ వచ్చిన ఫిర్యాదునకు ఆయన స్పందించి వెంటనే ధ్రువీకరణ





పత్రాలు జారీ చేయాలని వేటపాలెం తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. అక్కయ్యపాలెం పంచాయతీలో 300 యానాదుల కుటుంబాలకు స్మశానం కొరకు స్థల సేకరణ చేసి నివేదిక అందించాలని వేటపాలెం తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం,సమస్యల పరిష్కారం కొరకు వారంలో 3 రోజులు( సోమ,మంగళ,బుధవారం) బాపట్ల జిల్లాలో విధులు నిర్వహించాలని సహాయ సంచాలకులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. వారి కొరకు స్థానిక కలెక్టరేట్ ఆవరణలో కార్యాలయమును ఏర్పాటు చేయడమైనది ఆయన అన్నారు. మిగిలిన 3 రోజులు ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహించుకోవలసినదిగా ఆయన ఎ.డి వికలాంగుల శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కొరకు ఉన్నటువంటి 5% కోట అమలు జరుగుతుందో లేదో చూడాలని, అదేవిధంగా కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ విధానంలో కూడా 5% ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆయన ఏడిని ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగుల కొరకు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో 5% షాపులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. 16 మంది ట్రాన్స్ జెండర్ లకు గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 42 వేల మంది ఉద్యోగులు ఉండగా ఇప్పటివరకు కేవలం 6 వేల మంది మాత్రమే రిజిస్ట్రేషన్ పూర్తి చేశారన్నారు. మిగిలిన వారందరూ వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రజల చేత కూడా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా యోగా టీచర్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.ఎక్కువ మంది యోగాంధ్రలో పాల్గొనే విధంగా చూడాలని జిల్లా అధికారులను, తహసిల్దార్లను, ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెంచన్లు పంపిణీ చేసిన తర్వాత మిగిలి మొత్తంను 5వ తేదీలోపు ప్రభుత్వానికి చలానా రూపంలో జమ చేయాలన్నారు. అలా జమ చేయని వారి వద్ద నుండి వడ్డీతో వసూలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి



గ్లోరియా,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, సహాయ సంచాలకులు వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, ఇతర జిల్లా అధికారులు వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు,తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ యాక్ట్ మాదిరిగా కోకో పంటకు మద్దత్తు ధరకు కొత్త చట్టాన్ని తీసుకువస్తాం

ఏలూరు : రాష్ట్రంలోని కోకో పంటకు కనీస మద్దత్తు ధర నిర్ణయించే విధంగా త్వరలో చట్టాన్ని తీసుకువస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో శుక్రవారం కోకో రైతుల సమస్యలపై రైతులు, అధికారులు, ట్రేడర్లు, కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసనసభ్యులతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక అని, రైతుల ఇబ్బందులు, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. గత సంవత్సరం వరకు కోకో పంటకు రైతులకు లాభదాయకమైన ధరను సదరు ట్రేడర్లు, కంపెనీలు అందించాయని, కానీ ప్రస్తుత సంవత్సరం రైతులను ఇబ్బంది పెట్టే విధంగా కోకో ట్రేడర్లు, కంపెనీలు కోకో ధరను తగ్గించి కొంటున్నాయని రైతులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రైతుల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారన్నారు. కోకో రైతులకు భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా కోకో పంటకు అంతర్జాతీయ మార్కెట్ లో రేటునకు అనుగుణంగా కనీస మద్దత్తు అందించేందుకు ఆయిల్ పామ్, మిర్చి వంటి వాణిజ్య పంటలకు వర్తించేవిధంగా కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు, ట్రేడర్లకు నష్టం కలగని రీతిలో చట్టం రూపకల్పనకు రైతులు, రైతు సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని వారి అభిప్రాయాలను కూడా చట్టంలో పొందుపరుస్తామన్నారు. అదే సమయంలో రైతులు నాణ్యమైన ఉత్పత్తులు సాధనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రైతులు వద్ద వెయ్యి నుండి 1500 టన్నుల వరకు ఉన్న కోకో పంటను కేజీకి 500 రూపాయలు చొప్పున అందించేలా, దానిలో 450 రూపాయలు కోకో కొనుగోలు చేసే కంపెనీలు, మిగిలిన 50 రూపాయలు కంపెనీలతో చర్చించి ప్రభుత్వం అందించేలా కోకో రైతులు, ట్రేడర్లతో, కంపెనీల యజమానులతో మంత్రి మాట్లాడి సమస్యను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కోకో పంటకు సరైన ధర అందించడంలో ట్రేడర్లు, కంపెనీలు విఫలమవుతున్న సమయంలో దళారీ వ్యవస్థ లేకుండా కంపెనీలకు కోకో పంటను నేరుగా రైతులే అందించేలా చర్యలు తీసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. కోకో పంటకు గత సంవత్సరం, ప్రస్తుత ధరకు చాలా వ్యత్యాసం ఉండడంతో కోకో ధర నిర్ణయించేందుకు ఆయా కంపెనీలు నిర్దిష్టమైన విధానాన్ని అనుసరించాలనారు.దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కోకో రైతులు సమస్య తెలియజేసిన వెంటనే స్పందించి రైతులు, ట్రేడర్లు, కంపెనీల వారితో సమావేశం ఏర్పాటుచేయడం శుభపరిణామమన్నారు. సమస్య పరిష్కారానికి కృషిచేసిన మంత్రులకు చింతమనేని ప్రభాకర్ కృతజ్ఞతలు తెలియజేసారు. గత సంవత్సరం కిలో కోకో 900 రూపాయలకు పైగా పలికిన ధర , ప్రస్తుతం 300 నుండి 400 రూపాయలు పడిపోయిందని, కంపెనీల వారు కోకో కొనుగోలు చేసేందుకు రైతులకు ఎన్నో షరతులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని, తేమ శాతం, ఫంగస్ పేరుతో తక్కువ ధరకు కొంటున్నారన్నారు. ఎంతో విస్తరణ అవకాశం ఉన్న కోకో పంటను రాష్ట్రంలో విస్తరించనివ్వకుండా కంపెనీలు దుర్భర పరిస్థితిని కల్పిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బి. రాజశేఖర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య , డా. కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, ఉద్యాన శాఖ డిడి ఎస్ రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా,రైతు సంఘాల నాయకులూ కె. శ్రీనివాస్, వివిధ రైతు సంఘాల నాయకులూ, రైతులు ప్రభృతులు పాల్గొన్నారు.

# అశ్రునయనాలతో ముగిసిన కె.వెంకట రాజు అంతిమయాత్ర

## కె.వెంకట రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఇంటెలిజెన్స్ ఐజీ పి.హెచ్.డి. రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 23 : బాపట్ల జిల్లా చీరాల పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ 1924 కె.వెంకట రాజు, ఇంటెలిజెన్స్ విభాగం నందు విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం గుంటూరు నుండి చీరాలకు కారులో వస్తుండగా అర్ధరాత్రి సమయంలో పెదనందిపాడు – పర్చూరు రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినాడు. శుక్రవారం అయన స్వస్థలమైన చీరాల పట్టణంలోని స్థానిక స్మశాన వాటికలో వారి కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ కె.వెంకట రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ పి. హెచ్.డి. రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినారు. అంకిత భావంతో విధులు నిర్వహించే వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. అతడి కుటుంబానికి పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు. ఇంటెలిజెన్స్ ఐజీ పి. హెచ్. డి. రామకృష్ణ ఐపీఎస్ గారు కె.వెంకట రాజు పార్థివ దేహానికి పుష్పాంజలి సమర్పించి ఘన నివాళి అర్పించారు. తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చినారు. పోలీస్ శాఖ నుండు మట్టి ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేసినారు. చీరాల డివిస్పీ మోయిన్, రీజినల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ వి.శ్రీరామ్, బాపట్ల ఇంటిలిజెన్స్ ఇన్స్పెక్టర్ జి.వి. నారాయణ, చీరాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది కె.వెంకట రాజు అంతిమయాత్రలో పాల్గొని స్థానిక స్మశాన వాటికలో కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు.



# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే 51 మందిపై కేసులు నమోదు...

- గత 5 నలల్లో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 2550 మంది పై కేసులు నమోదు
- బహిరంగ ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్ లను సైతం వినియోగిస్తున్నాం
- నేరాల నియంత్రణ, చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా చర్యలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 23 : బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు గురువారం రాత్రి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి వల్ల అసాంఘిక చట్ట వ్యతిరేక ఘటనలు, నేరాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో ఉన్న వారు ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించడం, గొడవలు, దౌర్జన్యం, ఇతర పలు నేరాలకు





పాల్పడుతున్నారన్నారు. ఆ సమయంలో చిన్న తగాదాలు కూడా తీవ్రమైన నేరాలుగా పరిణమించే అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కూడా కారణమవుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లే ప్రజలకు.. పబ్లిక్ ప్రదేశాల్లో ఈ రకమైన ప్రవర్తన భయాందోళనలు కలిగించే అవకాశం ఉంటుందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం ఒక చట్ట విరుద్ధ చర్య మాత్రమే కాదు, అది సమాజ శాంతి భద్రతలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అందువల్ల ఇటువంటి చర్యల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. గత రాత్రి జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 51 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. వారిని సంబంధిత న్యాయ స్థానాలలో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. 2025 జనవరి నుండి ఇప్పుడి వరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 2550 మందిపై కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాలలో అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడి లక్ష్యంతో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా, ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన యడల సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి, (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 100/112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# లింగ నిర్ధారణ పరీక్షల్లో ఆడపిల్ల అని తేలింది..



హైదరాబాద్: సూర్యాపేట జిల్లాలో గర్భస్రావం వికటించి ఒక మహిళ మరణించడంతో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. నకిరేకల్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిగాయని తెలిసింది. ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతో, మూడో కాన్పులో అబ్బాయి కోసం లింగ నిర్ధారణ చేయించుకున్నారు. ఆడపిల్ల అని తేలడంతో అబార్షన్ చేయించారు. ఆసుపత్రిలో పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించగా, అక్కడ మృతి చెందింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకున్న ఒక దారుణ ఘటన.. అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు, సురక్షితం కాని గర్భస్రావాల వల్ల కలిగే తీవ్ర పరిణామాలను మరోసారి కళ్ళకు కట్టింది. ఈ విషాదంలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం సమాజంలో ఇంకా పాతుకుపోయిన మూఢ నమ్మకాలు, అక్రమ పద్ధతులు ఎంత ప్రమాదకరమో స్పష్టం చేస్తోంది. మోతె మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన అనూష అనే మహిళ, తన భర్త నగేశ్‌తో కలిసి జీవిస్తోంది. వారికి ఇప్పటికే ఇద్దరు కుమార్తెలు ఉండటంతో.. మూడవ కాన్పులో కుమారుడు కావాలనే బలమైన కోరికతో దంపతులు లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు.ఇది చట్టవిరుద్ధమని తెలిసినా.. కేతెపల్లికి చెందిన ఒక ఆర్ఎంపీ సహాయంతో నకిరేకల్‌లో ఈ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో ఆడబిడ్డ అని నిర్ధారణ కావడంతో.. అదే ఆర్ఎంపీ సూచన మేరకు సూర్యాపేటలోని రామలింగేశ్వర థియేటర్ రోడ్డులో ఉన్న ఒక ఆసుపత్రిలో అబార్షన్ చేయించుకోవాలని అనూష నిర్ణయించుకుంది. ఆసుపత్రిలో రెండు గంటల పాటు ఉంచిన తర్వాత.. అనూష అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఆసుపత్రి సిబ్బందే హుటాహుటిన అంబులెన్స్‌ను పిలిపించి ఆమెను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అయితే.. ఖమ్మం చేరుకున్న వెంటనే అనూష మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆసుపత్రి వారు తనకు డబ్బులిచ్చినట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని భర్త నగేశ్ స్పష్టం చేశారు. ఈ ఘటనతో తీవ్ర మనోవేదనకు గురైన నగేశ్, నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం డీఎంహెచ్‌వో కోటాచలంతో కలిసి సూర్యాపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు.ఈ దారుణ ఘటన భారతీయ సమాజంలో ఇంకా కొనసాగుతున్న కొన్ని తీవ్రమైన సమస్యలను ఎత్తి చూపుతోంది. ఆడపిల్లల పట్ల వివక్ష, మగపిల్లల కోసం ఆరాటం, అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు, సురక్షితం కాని అబార్షలకు దారితీస్తున్నాయి. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం 'ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టం, 1994' ప్రకారం పూర్తిగా చట్టవిరుద్ధం.. శిక్షార్హం. అలాగే, అర్హత లేని వ్యక్తులు లేదా అధీకృతం కాని ప్రదేశాలలో అబారషన్ చేయించుకోవడం తల్లి ప్రాణాలకే ముప్పు. ఇలాంటి అక్రమ గర్భస్రావాల వల్ల రక్తస్రావం, ఇన్‌ఫెక్షన్లు, గర్భాశయ వ్యాధులతో పాటు.. మరణం సంభవించే ప్రమాదం కూడా ఉంది.డీఎంహెచ్‌వో పూర్తి వివరాలతో గురువారం ఫిర్యాదు చేస్తానని.. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి విచారణ చేపడతామని సూర్యాపేట పట్టణ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈ కేసులో నిందితులపై పోక్సో చట్టంతో పాటు.. పీసీపీఎన్‌డీటీ చట్టం, ఐపీసీలోని సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. చట్టాలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు, సమాజంలో లింగ వివక్షను రూపుమాపాలి. ఆడపిల్లలు భారంగా కాకుండా, వరంగా భావించేలా ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యవసరం.

# కనికరం లేని పాకిస్తాన్ ?

న్యూఢిల్లీ : భారత్-పాకిస్తాన్ మధ్య పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత నెలకొన్న పరిణామాలు నానాటికీ ఆందోళనకరంగా మారుతున్నాయి. ఓవైపు పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్ కు సింధు నది నీళ్ళు ఆపేసిన భారత్.. పొరుగుదేశం విజ్ఞప్తులు చేస్తున్నా వెనక్కి తగ్గడం లేదు. అదే సమయంలో పాకిస్తాన్ వైపు నుంచి ఓ అమానవీయ ఘటన చోటు చేసుకుంది. భారత విమానాలకు పాకిస్తాన్ తమ గగనతలం మూసేసిన నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకుంది.బుధవారం ఢిల్లీ నుంచి శ్రీనగర్ కు బయలుదేరిన ఇండిగో విమానం 6ఈ 2142 కాసేపట్లో గమ్యానికి చేరుకోవాల్సి ఉంది. అయితే శ్రీనగర్ లో గాలి ఒత్తిడి కారణంగా విమానం తీవ్ర కుదుపులకు లోనైంది. ఈ విమానంలో 220 మంది భారతీయులు ప్రయాణిస్తున్నారు. దీంతో పైలట్ ప్రయాణికుల్ని దృష్టిలో ఉంచుకుని విమానాన్ని సేఫ్ ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే అది కూడా కుదరలేదు. దీంతో పాకిస్తాన్ గగనతలంలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది.ఇందుకోసం పాకిస్తాన్ లోని లాహోర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ను ఇండిగో విమాన పైలట్ అనుమతి కోరాడు. విమానం తీవ్ర కుదుపులకు లోనవుతున్న నేపథ్యంలో తమ గగనతలంలోకి కొద్ది దూరం మాత్రమే అనుమతించాలని వేడుకున్నాడు. కానీ భారత విమానాలకు పాకిస్తాన్ గగనతలం మూసేసిన నేపథ్యంలో ఇండిగో విమానానికి అనుమతి ఇవ్వలేమని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ తేల్చేసింది. అప్పటికే తమ విమానం ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఉన్నట్లు శ్రీనగర్ ఏటీసీకి పైలట్ సమాచారం ఇచ్చినట్లు ఇదే విమానంలో ప్రయాణిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఒకరు తెలిపారు.ఆ తర్వాత పాకిస్తాన్ గగనతలంలోకి వెళ్లేందుకు లాహోర్ ఏటీసీ కూడా అనుమతివ్వలేదు. చివరికి ఈ విమానం తీవ్ర కుదుపుల మధ్యే శ్రీనగర్ ఎయిర్ పోర్టులో దిగింది. దీంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే డీజీసీఏ విచారణ జరుపుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ కుదుపుల కారణంగా విమానం కూడా దెబ్బతింది.

# ఏపీలో ఆ కొత్త రైల్వే స్టేషన్‌కు ఆగస్టులో రైలు.. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లేలా కొత్త రైల్వే లైన్!

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే మార్గం పనులు శరవేగంగా జరుగుతున్నాయి! ప్రకాశం జిల్లాలో కనిగిరి వరకు లైన్ నిర్మాణం పూర్తయ్యే దశలో ఉంది. ఆగస్టులో రైలు పరుగులు పెట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దశాబ్దాల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. ఈ మార్గం పూర్తయితే హైదరాబాద్ నుండి తిరుపతికి ప్రయాణం మరింత సులభం కానుంది. ఈ రైల్వే లైన్ పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన రైల్వే ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టుల్ని పూర్తి చేయడంతో పాటుగా కొత్త ప్రాజెక్టుల్ని కూడా పట్టాలెక్కించే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైలు మార్గం పనులు కూడా మరింత వేగవంతం అయ్యాయి. ఇప్పటికే నడికుడి నుంచి ప్రకాశం జిల్లా దర్శి, పొదిలి వరకు పనులు ముగింపు దశకు వచ్చాయి.. ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రస్తుతం కనిగిరి వరకు ఈ పనుల్ని పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పనుల్ని పరిశీలించారు.. అధికారులకు సూచనలు చేశారు.. పనుల్లో వేగం పెంచాలన్నారు. అయితే కనిగిరి ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చే దిశగా అడుగులు పడుతున్నాయి.ఈ మేరకు నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గంలో కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల రైల్వే లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి.. మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తి చేసి



ఆగస్టులో రైలును ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే మార్గం గురించి ప్రతిపాదనలు వచ్చాయి.. అయితే పనులు ప్రారంభమైనా వేగంగా సాగలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనుల్ని వేగవంతం చేసింది. భూ సేకరణతో పాటుగా ఇతర అంశాలపై ఫోకస్ పెట్టింది. దీంతో పనులు శరవేగంగా సాగుతున్నాయి.ప్రకాశం జిల్లా కనిగిరి మండలంలోని పేరంగుడిపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని ఐదు ఇళ్లను తొలగించారు. అక్కడ బ్రిడ్జి నిర్మాణం వేగంగా జరుగుతోంది. అలాగే పోలవరం, కలగట్ల సమీపంలో రైల్వే స్టేషన్ నిర్మాణంతో పాటుగా అధికారులు, ఉద్యోగులు ఉండే గదుల నిర్మాణాలు కూడా పూర్తి చేశారు. ఈ రైల్వే ట్రాక్ పనులు పామూరు మండలం రావిగుంటపల్లి వరకు ముగింపు దశకు వచ్చాయి. అలాగే రైల్వే స్టేషన్ లోపల, బయట ఎలక్ట్రిక్ లైట్లు అమర్చారు. స్టేషన్ ఆవరణలో పచ్చని మొక్కలతో సుందరీకరణ చేశారు. చంద్రబాబు ఆరోగ్య రహస్యం.. ఆయన మాటల్లోనే..కనిగిరి రైల్వే ట్రాక్‌తో పాటుగా స్టేషన్‌కు సంబంధించి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ఆగస్టు మొదటి వారంలో ట్రయల్ రన్ నిర్వహించడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. అధికారులు పామూరు, కనిగిరి మండలాల్లోని రైతులకు రూ.7 కోట్ల పరిహారం చెల్లించామని తహసీల్దార్ తెలిపారు. అంతేకాకుండా ఇతర సమస్యలు కూడా తొలగిపోయాయని ఆగస్టులో కనిగిరికి రైలు వస్తుంది అంటున్నారు. మొత్తం మీద ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం ప్రజల రైలు కల నెరవేరబోతోంది. అంతేకాదు నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గం అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి తిరుపతికి త్వరగా వెళ్లొచ్చు అంటున్నారు. నడికుడి మీదుగా ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లా మీదుగా తిరుపతి జిల్లాలోకి వెళ్లొచ్చు.. హైదరాబాద్ నుంచి ఈ రైల్వే లైన్‌లో కొత్త రైళ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. హైదరాబాద్ నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే ప్రజలకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ఏపీ ప్రజలకు పండగే.. ఇకపై నో క్యాష్, ఓన్లీ డిజిటల్ పేమెంట్స్.. ప్రభుత్వం కీలక ఆదేశాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలతో ముందుకెళ్తోంది. అన్ని ప్రభుత్వ సేవల్ని డిజిటల్ రూపంలోకి మార్చాలని ఆదేశించింది. దీనివల్ల పౌరులకు సేవలు మరింత సులభంగా అందుతాయి. అంతేకాదు, విమానాశ్రయాల అభివృద్ధికి నిధులు విడుదల చేయడంతో పాటు, డ్వాక్రా రుణాల చెల్లింపుల్లోనూ మార్పులు చేసింది. ఈ చర్యల వెనుక ఏపీ ప్రభుత్వ లక్ష్యం ఏమిటి? రాష్ట్ర ప్రజలకు ఈ డిజిటల్ సేవల ద్వారా కలిగే ప్రయోజనాలేమిటి?ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు అందించే సేవలను డిజిటల్ రూపంలోకి మార్చాలని ఆదేశించింది. ఐటీ శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. పౌరులకు సేవలు మరింత సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెంచడానికి, జవాబుదారీతనం పెంచడానికి, సామర్థ్యం పెంచడానికి ఈ డిజిటలైజేషన్ ఉపయోగపడుతుంది అంటున్నారు. ఈ మేకు ప్రభుత్వ శాఖల్లో వ్యక్తుల జోక్యాన్ని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించాలని సూచించింది. ప్రభుత్వ శాఖల మధ్య (గవర్నమెంట్ టు గవర్నమెంట్ ), ప్రభుత్వం ప్రజల మధ్య (గవర్నమెంట్ టు సిటిజన్), ప్రభుత్వం వ్యాపార వర్గాల మధ్య (గవర్నమెంట్ టు బిజినెస్) జరిగే లావాదేవీలు డిజిటల్ రూపంలోనే జరగాలని ఆదేశించింది. సొంతంగా డిజిటలైజేషన్ చేయలేని ప్రభుత్వ శాఖలు ఆర్టీజీఎస్ సహాయం తీసుకోవాలని సూచించింది.ఏపీ ప్రభుత్వం పాలనలో పారదర్శకత కోసం ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మాన్యువల్ విధానంలో సేవలు అందించడం ఇకపై ఉండకూడదని స్పష్టం చేసింది. దరఖాస్తు దగ్గర నుంచి సేవలు అందించే వరకు అన్నీ డిజిటల్ రూపంలోనే ఉండాలని సూచించింది. ధ్రువీకరణ పత్రాలు, ఫిర్యాదులు స్వీకరించడం, వాటి స్థితిని తెలుసుకోవడం వంటి సేవలను మన మిత్ర వాట్సాప్ ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. ప్రజలకు సమయం ఆదా అవుతుంది. పారదర్శకత పెరగడం వల్ల అవినీతికి అవకాశం తగ్గుతుంది. మొత్తం మీద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిజిటల్ దిశగా ఒక ముందడుగు వేసింది.రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీఎల్) వివిధ ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేందుకు 2025-26 బడ్జెట్ కేటాయింపుల నుంచి రూ.75 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సంస్థ ఎండీ తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.19.12 కోట్లను గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా మంజూరు చేసింది. రాష్ట్రంలో వీవీఐపీల ప్రయాణానికి గాను హెలికాప్టర్, విమానాల అద్దె, ఇతర ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి గాను ఈ మొత్తాన్ని విడుదల చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.ఏపీలో డ్వాక్రా సభ్యులు స్త్రీనిధి బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాన్ని డిజిటల్ రూపంలో చెల్లించేలా కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. డ్వాక్రా సభ్యులు కట్టే డబ్బు పక్కదారి పట్టకుండా పారదర్శకత కోసమే ఈ విధానం తీసుకొస్తున్నట్లు గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ(సెర్ప్) శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో ఆయన డిజిటల్ విధానంలో స్త్రీనిధి చెల్లింపులకు యాప్‌ను ప్రారంభించారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఓఎస్డీ పేరుతో బెదిరింపులు.. మాజీ క్రికెటర్ అరెస్ట్..

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఓఎస్డీ పేరుతో బెదిరింపులకు పాల్పడుతోన్న మాజీ క్రికెటర్ బుడుమూరు నాగరాజును హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. సీఎం ఓఎస్డీ అని చెప్తూ పలువురు రియల్ ఎస్టేట్ కంపెనీల ఛైర్మన్‌లకు నాగరాజు వాట్సాప్ మెసేజులు పెట్టినట్లు తెలిసింది. అలాగే ఫేక్ ఈ మెయిల్ క్రియేట్ చేసినట్టు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. శ్రీకాకుళంలో నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నాగరాజుపై గతంలోనూ ఇలాంటి కేసులు నమోదైనట్లు పోలీసులు చెప్తున్నారు.వినాశకాలే విపరీత బుద్ధి.. దురాశ దుఃఖానికి చేటు.. ఇలాంటి సామెతలు చిన్నప్పటి నుంచి ఎన్నో వింటూ వస్తున్నాం. ఈ సామెతల అర్థం తెలుసుకుని మసలితే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అలా కాదని.. పేరాశతో వ్యవహరిస్తే.. చివరకు ఇదిగో ఇలా చిక్కుల్లో పడాల్సి వస్తుంది. అసలు సంగతిలోకి వస్తే.. అతనో మాజీ క్రికెటర్. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తి. రంజీ మ్యాచ్‌లు కూడా ఆడినట్లు చెప్తుంటారు. అయితే అడ్డగోలుగా సంపాదించాలనే దుర్బుద్ధి పుట్టింది. దీంతో వాట్సాప్‌కి ముఖ్యమంత్రుల డీపీలు పెట్టి మోసం చేయడం మొదలుపెట్టారు. సీఎం పీఏ నంటూ, సీఎం ఓఎస్డీ అంటూ బెదిరింపులకు పాల్పడటం, డబ్బులు డిమాండ్ చేయడం ప్రారంభించారు. అలా..అలా చివరకు జైలు పాలు కావాల్సి వచ్చింది.పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓఎస్డీని అంటూ బెదిరింపులకు పాల్పడుతోన్న ఆంధ్రాకు చెందిన బుడుమూరు నాగరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. బుడుమూరు నాగరాజు.. ర్యాపిడో, కంట్రీ డిలైట్ సంస్థల ఎండీలకు ఫోన్ చేసి సీఎం ఓఎస్డీనంటూ బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు బుడుమూరు నాగరాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నాగరాజు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్డీనని చెప్తూ పలువురు రియల్ ఎస్టేట్ కంపెనీల ఛైర్మన్‌లకు మెసేజ్ పెట్టినట్లు తెలిసింది. అలాగే ఫేక్ ఈ మెయిల్ క్రియేట్ చేసినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. శ్రీకాకుళంలో నాగరాజును అరెస్టు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు.. రిమాండ్‌కు తరలించారు.బుడుమూరు నాగరాజుపై గతంలోనూ కేసులు నమోదయ్యాయి. 2023లో శ్రీకాకుళంలో గంజాయి తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. 29 క్రిమినల్ కేసులలో నాగరాజు వాంటెడ్‌గా ఉన్నట్లు తెలిసింది. ఇందులో తెలంగాణలో 13 కేసులు, ఏపీలో 16 కేసులు ఉన్నాయి. 2020లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ కేసులో బుడమూరు నాగరాజుపై నాన్ బెయిలబుల్ కేసు పెండింగ్‌లో ఉంది. అలాగే సీఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే కారణంగా గతేడాది డిసెంబర్?లోనూ విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నాగరాజుపై కేసు నమోదు చేశారు. 2019లో బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్కే ప్రసాద్ పేరుతో మోసం చేస్తున్నాడనే కారణంతో విజయవాడ పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. విశాఖపట్నంలో క్రికెట్ అకాడమీ పెడుతున్నానంటూ ఎంఎస్కే ప్రసాద్ పేరుతో వ్యాపారవేత్తల నుంచి డబ్బులు వసూలు చేశారనే కారణంతో అరెస్ట్ చేశారు.

# మీరు ఎప్పుడైనా ఈ విచిత్రమైన కోడిని చూశారా.. చూడ్డానికి బొమ్మలా భలే ఉందే.. ధర ఎంతో తెలుసా!

అమరావతి : అనంతపురంలో ఓ వ్యక్తి వింత కోడిని పెంచుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. చైనీస్ బాంటం జాతికి చెందిన ఈ కోడి రూ.10 వేలు పెట్టి కేరళ నుండి తెచ్చాడు. ఇది చూడటానికి బొమ్మలా ఉండి, ఒళ్లంతా నల్లగా, ఈకలు తెల్లగా పట్టులా మెత్తగా ఉంటాయి. మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అడవి జంతువులు ఊళ్లలోకి వస్తున్నాయి. రైతులు పంటలను కాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కాపలా కాయాల్సి వస్తోంది.ఒక్కో మనిషికి ఒక్కో సరదా ఉంటుంది.. కొందరు ఇళ్లలో జంతువులను ఇష్టపడతారు. ఆ పెంపుడు జంతువుల్ని సొంత కుటుంబంలో సభ్యుల కంటే ఎక్కువగా చూసుకునేవారు కూడా ఉంటారు. ఎక్కువమంది కుక్కలు, పిల్లులు, వంటి పెంపుడు జంతువుల్ని.. అలాగే చిలుకలు వంటి వాటిని తీసుకొచ్చి పెంచుకుంటారు. కానీ అనంతపురానికి చెందిన వ్యక్తి మాత్రం ఓ వెరైటీ కోడిని పెంచుకుంటున్నారు. చూడటానికి చాలా విచిత్రంగా ఉండే ఈ కోడి ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కోడి పట్టులాంటి ఈకలతో చూడటానికి అచ్చం బొమ్మలాగే ఉంది.. దీనిని చైనీస్ బాంటం(సిల్కీ) అని పిలుస్తుంటారు. ఈ కోడి ఒంటి నిండా తెల్లటి ఈకలు ఉన్నా సరే.. దేహం మాత్రం పూర్తిగా నల్లగా ఉంటుంది.అనంతపురానికి చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి కేరళ నుంచి రూ.10 వేలు పెట్టి ఈ కోడిని తీసుకొచ్చారు. ఈ కోడి విచిత్రంగా ఉండటంతో.. దీన్ని చూడటానికి



చాలా మంది ఆయన ఇంటికి వస్తున్నారు. ఈ కోడి పేరు చైనీస్ బాంటం (సిల్కీ) అని ఇర్ఫాన్ చెబుతున్నారు. దీని ఈకలు పట్టులా మెత్తగా ఉంటాయని.. ఇది చూడటానికి బొమ్మలా, ఒళ్లంతా నల్లగా ఉంటుంది అన్నారు. కానీ ఈకలు మాత్రం తెల్లగా ఉంటాయని.. ఈ కోడిని కేరళలో చూసి ఇష్టపడి కొనుక్కుని తీసుకొచ్చానన్నారు. అలాగే ఈ కోడి మాంసం తినొచ్చని.. కానీ చాలామంది దీన్ని పెంచుకోవడానికి ఇష్టపడతారంటున్నారు. ఈ కోళ్లు ఎక్కువ వేడిని తట్టుకోలేవని.. 45 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే వాటికి ప్రమాదం అంటున్నారు ఇర్ఫాన్. అందుకే దీనిని జాగ్రత్తగా చూసుకుంటానంటున్నారు.మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అడవి జంతువులు ఊళ్లలోకి వస్తున్నాయి. జింకలు, నెమళ్లు పంట పొలాల్లో తిరుగుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అడవుల్లో నీళ్లు, ఆహారం లేకపోవడంతోనే ఇలా జరుగుతోందని రైతులు చెబుతున్నారు. పంటలను కాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కాపలా కాయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఎండాకాలం కావడంతో అడవుల్లో వన్యప్రాణులకు తాగడానికి నీళ్లు లేవు. తినడానికి గడ్డి కూడా లేదు. అందుకే అవి మైదాన ప్రాంతాల వైపు వస్తున్నాయి.. వాగులు, వంకల దగ్గర నివాసం ఉంటున్నాయి. పొలాల్లో మొలకెత్తిన విత్తనాలను నెమళ్లు తినేస్తున్నాయి. జింకలు వేరుశనగ, మొక్కజొన్న, కంది, సజ్జ, అలసంద పంటలను లేతగా ఉన్నప్పుడే మేస్తున్నాయి. కోతకు వచ్చిన పంటలను అడవి పందులు నాశనం చేస్తున్నాయి. అమడగూరు మండలం కంచనగారిపల్లి, హరిపురం, గంగిరెడ్డిపల్లిలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. తనకల్లు మండలంలోని యరగుంటపల్లి, సీజీ ప్రాజెక్టు దగ్గర గ్రామాల్లో కూడా జింకలు, నెమళ్లు గుంపులుగా కనిపిస్తున్నాయి. తలుపుల, ఎన్పీకుంట, నల్లమాడ ప్రాంతాల్లో అడవి పందుల బెడద ఎక్కువైంది. అటవీ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ట్రంప్‌కు ఎంతో ఇష్టమైన బిగ్, బ్యూటీఫుల్ బిల్- ఒక్క ఓటు తేడాతో



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రెయిన్ ఛైల్డ్ గా చెప్పుకొనే బిగ్, బ్యూటిఫుల్ బిల్లు ఆమోదం పొందింది. హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ దీన్ని ఆమోదించింది. ఒకే ఒక్క ఓటు తేడాతో ఈ బిల్లును పాస్ చేసింది యూఎస్ హౌస్. ఈ బిల్లు ఆమోదం పొందడం పట్ల డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. అమెరికన్లు చెల్లించే పన్నులను భారీగా తగ్గించడానికి ఉద్దేశించిన బిల్లు ఇది. హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ ఆమోదం కోసం ఇటీవలే సభ ముందుకు వచ్చిందీ బిల్లు. దీనిపై విస్తృతంగా చర్చ సాగింది. ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి గల కారణాలు, దాని ఉద్దేశాలు, అమెరికన్లకు ఎంత వరకు లబ్ది కలిగిస్తుంది.. అనే విషయాలపై రెప్రజెంటేటివ్స్ చర్చించారు. అనంతరం స్పీకర్ మైక్ జాన్సన్ ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్ లో ఈ బిల్లుకు అనుకూలంగా 215 మంది సభ్యులు ఓటు వేశారు. దీనికి వ్యతిరేకంగా 214 ఓట్లు పోల్ అయ్యాయి. ఒక్క ఓటు తేడాతో బిల్లు సభ ఆమోదం పొందినట్లు మైక్ జాన్సన్ ప్రకటించారు. దీన్ని అడాప్ట్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ బిల్లు ఇప్పుడు సెనేట్‌కు వెళ్తుంది. తాను అధికారంలోకి వస్తే ఇలాంటి బిల్లును ప్రవేశపెడతానంటూ ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చారు డొనాల్డ్ ట్రంప్. దీనికి అనుగుణంగా బిగ్, బ్యూటిఫుల్ ట్యాక్స్ బిల్లుకు రూపకల్పన చేశారు. తాజాగా యూఎస్ హౌస్ ఆమోదం కూడా పొందడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ట్రంప్ తన తొలి హయాంలోనే ఇలాంటి బిల్లును అమలు చేశారు. 2017లో ఆమోదం పొందిన అప్పటి బిల్లు గడువు త్వరలో ముగియబోతోంది. అమెరికన్ల పన్నును తగ్గిస్తూ అప్పట్లో దీన్ని అమలు చేసింది ట్రంప్ అడ్మినిస్ట్రేషన్. దీని గడువు ముగియబోతోన్న నేపథ్యంలో ఈ బిల్లు ఆమోదం పొందడం వల్ల పన్ను కోతలను మరి కొంత కాలం పొడిగించడానికి అవకాశం లభించినట్టయింది. ఓవర్ టైం పని, టిప్స్ పై పన్నులను తాత్కాలికంగా తొలగిస్తుందీ బిల్లు. తక్కువ ఆదాయం ఉన్న అమెరికన్లకు మెడికైడ్ హెల్త్‌కేర్ ప్రోగ్రామ్ కింద వైద్య సహాయం పొందవచ్చు. పన్నుల్లో కోతలను పొడిగించడం వల్ల ఇది కార్పొరేషన్లు, సంపన్నులకు లబ్ధి చేకూరుస్తుందనే విమర్శలు ఉన్నాయి. రక్షణ రంగానికి భారీగా నిధులు సమకూర్చడం, డిపోర్టేషన్ వంటి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం ఈ బిల్లులో ముఖ్యమైన అంశాలు. ఓవర్‌టైమ్, టిప్స్ పై పన్నుల రద్దు.. శ్రామిక వర్గాలకు ఉపశమనం కలిగిస్తుందని డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు చెబుతున్నారు. ఈ బిల్లులో మెడిక్ ఎయిడ్.. అంటే తక్కువ ఆదాయం ఉన్న అమెరికన్లకు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం, 4.2 కోట్ల మందికి పైగా అమెరికన్లు ఉపయోగించే స్నాప్ ఆహార సహాయ కార్యక్రమం వంటి సంక్షేమ పథకాలకు గణనీయంగా నిధుల కోతలను ప్రతిపాదించిందీ బిల్లు. ఇప్పటికే అమెరికా చేసిన అప్పులు 5.2 ట్రిలియన్ల డాలర్ల భారాన్ని మరింత పెంచుతుందనే ఆందోళనలు ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లోటును సుమారు 600 బిలియన్ డాలర్లకు పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయి. రుణాలపై వడ్డీ చెల్లింపులు పెరిగే అవకాశం ఉంది. డెమొక్రాట్లు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. తక్కువ ఆదాయం ఉన్న అమెరికన్ల ప్రయోజనాలను ఈ బిల్లు దెబ్బతీస్తుందని హెచ్చరించారు. యువత, మహిళలు ఈ బిల్లు వల్ల భారీగా నష్టపోతారని అంటున్నారు. మెడిక్ ఎయిడ్ పై ఆధారపడిన వయోధిక వృద్ధులు, దివ్యాంగులు నష్టపోతారని చెబుతున్నారు. పలు జిల్లాల్లో ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు మూత పడే ప్రమాదం ఉందని డెమొక్రటిక్ సభ్యులు ఆరోపిస్తోన్నారు. కాగా ఈ బిల్లు తదుపరి ఆమోదం కోసం సెనెట్ కు వెళ్లనుంది. ఫలితంగా- అక్కడ కొన్ని మార్పులు చేర్పులు చోటు చేసుకోవడానికి అవకాశం ఉందని ది న్యూయార్క్ పోస్ట్ అభిప్రాయపడింది. ఈ బిల్లు ఆమోదం పొందడం పట్ల డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. బిల్లులో భారీ పన్ను కోతలు ఉన్నాయని, టిప్స్ పై పన్ను ఉండదని అన్నారు. ఓవర్‌టైమ్‌పై పని చేసే వాళ్ల ఆదాయం పైనా పన్ను ఉండదని చెప్పారు. అమెరికాలో తయారైన వాహనాలను కొనుగోలు చేసినప్పుడు పన్ను తగ్గుతుందని వివరించారు. ఐసీఈ, బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లకు వేతనాలు భారీగా పెరుగుతాయని, గోల్డెన్ డోమ్ కోసం నిధులు, నవజాత శిశువులకు ట్రంప్ సేవింగ్స్ ఖాతాల వంటి వెసలుబాటు కల్పిస్తుందని ట్రంప్ చెప్పారు. సెనేట్ ఈ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించాలని, తన కార్యాలయానికి పంపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ బిల్లును వ్యతిరేకించిన డెమొక్రాట్లపై డొనాల్డ్ ట్రంప్ సెటైర్లు సంధించారు. ఓ లక్ష్యం అంటూ ఉండట్లేదని ఎద్దేవా చేశారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి తరువాత విశ్వాసం, ధైర్యం, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించట్లేదని చురకలు అంటించారు. నేరస్థులు అమెరికాలో ప్రవేశించడానికి, ప్రతి ఒక్కరికీ లింగమార్పిడి చేయడానికి డెమొక్రాట్లు బాటలు వేశారని, ఇలాంటివి ఇక ఉండబోవని అన్నారు.

# తుది దశలో రామాలయ నిర్మాణం..

న్యూఢిల్లీ : అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్టించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్టిస్తారు. రామ దర్భార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు దీరనున్నారు. ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రారంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్టించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతాయి. ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడుకుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి పూర్తవుతుంది. దీని తరువాత గేట్ నంబర్ 11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవుతుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవుతుంది. దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు నృపేంద్ర మిశ్రా.

# భారతీయ విద్యార్థులకు మరో బిగ్ షాక్.. స్టడీ పర్మిట్లకు కోత విధించిన కెనడా..!

అమరావతి : అమెరికా తర్వాత భారతీయ విద్యార్థుల కలల ప్రపంచం కెనడా. కానీ మన విద్యార్థుల ఆశలను చిదిమేస్తోంది కెనడా ప్రభుత్వం. భారతీయ విద్యార్థులకు తలుపులు మూసేస్తోంది. వీసాలను గణనీయంగా తగ్గించేస్తోంది. అక్కడ ఇప్పటికే ఉన్న విద్యార్థులు పార్ట్‌టైమ్ జాబ్‌లు కూడా దొరక్క అల్లాడిపోతున్నారు. తాజా ఉత్తర్వులతో మరింత గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. భారతీయ విద్యార్థులకు స్టడీ పర్మిట్లలో కెనడా దాదాపు 31శాతం కోతపెట్టింది. ఐఆర్‌సిసి గణాంకాలు చూస్తుంటే కెనడాపై భారతీయ విద్యార్థులు ఇక ఆశలు వదులుకోవాల్సిందే. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో కెనడాలో భారతీయ విద్యార్థుల స్టడీ పర్మిట్లు 31శాతం తగ్గాయి. 2028 నాటికి కెనడా జనాభాలో తాత్కాలిక నివాసితులను 5శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది అక్కడి ప్రభుత్వం. ఈ ఏడాది దేశంలోకి విదేశీ విద్యార్థులకు అనుమతులను 4లక్షల 37వేలకు పరిమితం చేసింది. 2025 మొదటి త్రైమాసికంలో కేవలం 30వేల




640మంది భారతీయ విద్యార్థులకే కెనడాలోకి ఎంట్రీ లభించింది. 2024లో ఇదే పీరియడ్‌లో 44వేల295 మందిని అనుమతించిన కెనడా.. ఏడాది తిరిగేసరికి వీసాల్లో ఏకంగా 31శాతం కోత విధించింది. 2023 చివరి నుంచీ దేశంలోకి వలసలను అరికట్టడానికి కెనడా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలతో విద్యార్థులపై దాని ప్రభావం పడుతోంది. 2023లో కెనడా మొత్తం 6లక్షల 81వేల155 స్టడీ పర్మిట్లు జారీ చేసింది. వాటిలో 2లక్షల 78వేలమంది భారతీయులు. 2024లో మొత్తం పర్మిట్ల సంఖ్య 5లక్షల16వేల 275కి పడిపోయింది, భారతీయ విద్యార్థుల సంఖ్య లక్షా 88వేల 465కి తగ్గింది. విద్యార్థులు, విదేశీ కార్మికులతో సహా కెనడాలో టెంపరరీ రెసిడెంట్స్ సంఖ్య 2028 నాటికి దేశ జనాభాలో 5శాతానికి మించకూడదనే నియమం పెట్టుకుంది అక్కడి ప్రభుత్వం. అందులోభాగంగానే 2025కి స్టడీ పర్మిట్‌లను ఐఆర్‌సిసి 4లక్షల 37వేలకు పరిమితం చేసింది. స్టడీ పర్మిట్ నిబంధనల్లోనూ మార్పులు చేసింది. దీంతో కెనడాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. జస్టిస్ ట్రూడో ఉన్నన్నాళ్లూ కెనడా- భారత్ మధ్య సత్సంబంధాలు లేవు. మార్క్ కార్నీ కెనడా ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక కూడా పెద్ద మార్పేమీ లేదు. విదేశీ విద్యార్థుల సంఖ్య భారీగా ఉండటం.. గృహ, ఆరోగ్య, ఇతర ప్రజాసేవలకు భారంగా మారుతోందని భావిస్తోంది కెనడా. అందుకే భారతీయ విద్యార్థులకు కేటాయించే స్టడీ పర్మిట్లను 31శాతం తగ్గించింది. అదే సమయంలో చైనా విద్యార్థులను మాత్రం కేవలం 3శాతానికే కుదించింది.

# అమ్మబాబోయ్.! మళ్లీ వచ్చేసింది.. విశాఖలో కరోనా అలజడి.. ఇలా చేస్తే మీరు సేఫ్




విశాఖపట్నం: కోవిడ్ మహమ్మరి మళ్లీ చాప కింద నీరులా విస్తరిస్తోంది. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే కోవిడ్ కేసులు నమోదవుతున్నాయి. అయితే ఏపీలో తొలి కేసు విశాఖలో బయటపడింది. 28ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ జరిగింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మద్దిలపాలెం పిఠాపురం కాలనీలో నివాసముంటున్న 28 ఏళ్ల మహిళ కొద్దిరోజుల క్రితం జ్వరం, ఒళ్ళు నొప్పులతో బాధపడింది. మందులు వాడుతున్నా తగ్గకపోయేసరికి ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్య సేవలు అందిస్తూ శాంపిల్స్ సేకరించి ర్యాపిడ్ టెస్ట్ చేశారు. దీంతో ఆమెకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. కేజీహెచ్‌లోని వైరాలజీ ల్యాబ్‌కు కూడా కొన్ని శాంపిల్స్ పంపారు. అక్కడ కూడా కోవిడ్ నిర్ధారణ జరగడంతో వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మెరుగుపడడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అయితే హోం క్వారంటైన్‌లో ఉండాలని సూచనలు జారీ చేశారు. విశాఖలో తొలి కేసు నమోదైన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. నాలుగు వైద్య ఆరోగ్య శాఖ బృందాలు మహిళ నివాసముంటున్న పరిసర ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు. మహిళ కుటుంబ సభ్యుల శాంపిల్స్‌ను కూడా సేకరించారు. మహిళకు తప్ప ఇంకెవరికి అటువంటి లక్షణాలు లేకపోవడంతో కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ప్రజలందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అంటున్నారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జగదీశ్వరరావు. అయితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జన సమర్థం ఉన్న ప్రదేశాల్లో వెళ్లేటప్పుడు మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. మరోవైపు ఏపీలో పాజిటివ్ కేసు నమోదు కావడంతో ఏపీ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలంటూ సిబ్బందికి సూచనలు జారీ చేసింది. సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దంటోంది ఆరోగ్యశాఖ. జ్వరం, దగ్గు, గొంతునొప్పి లక్షణాలు ఉంటే.. వెంటనే కొవిడ్ టెస్ట్ చేయించుకోవాలంది. రైల్వేస్టేషన్, బస్టాండ్, ఎయిర్‌పోర్టుల్లో.. సోషల్ డిస్టెన్స్, మాస్క్ తప్పనిసరి చేసింది. విదేశాల నుంచి వచ్చినవారు తప్పనిసరిగా కొవిడ్ టెస్ట్ చేయించుకోవాలని పేర్కొంది. అధికారులకు ప్రత్యేక సూచనలు చేసిన హెల్త్ డైరెక్టర్.. మాస్కులు, పీపీఈ కిట్లు, అందుబాటులో ఉంచాలని సూచించారు.

# వరుస భూకంపాలతో వణికిపోతున్న నేపాల్.. ఈసారి తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా నమోదు

న్యూఢిల్లీ : నేపాల్‌లో మరోసారి బలమైన భూకంపం సంభవించింది. శుక్రవారం రాతెల్లవారుజామున 1.33 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఈ విషయంలో, భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. జనం భయంతో వణికిపోయారు. ప్రస్తుతానికి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు ఎటువంటి వార్తలు లేవు. దీనికి రెండు రోజుల ముందు, పశ్చిమ నేపాల్‌లోని కాస్కి జిల్లాలో 4.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. నేషనల్ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం ప్రకారం, భూకంప కేంద్రం ఖాట్మండు నుండి 250 కి.మీ దూరంలో ఉన్న కాస్కి జిల్లాలోని సినువా ప్రాంతంలో ఉంది. ఇది మధ్యాహ్నం 1.59 గంటలకు సంభవించింది. ఇదిలావుంటే, మే 14న తూర్పు నేపాల్‌లోని సోలుఖుంబు జిల్లాలోని చెస్కామ్ ప్రాంతంలో 4.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. మే 15న కూడా నేపాల్‌లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. నేపాల్‌లో సంభవించిన ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.6గా నమోదైంది. దీని కేంద్రం నేపాల్ తూర్పున సోలుఖుంబు జిల్లాలోని ఛెస్కం ప్రాంతంలో ఉంది. సమాచారం ప్రకారం, లోతైన భూకంపాల కంటే నిస్సార భూకంపాలు చాలా ప్రమాదకరమైనవి. ఎందుకంటే అవి భూమి ఉపరితలానికి దగ్గరగా వచ్చినప్పుడు, వాటి శక్తి ఎక్కువగా విడుదల అవుతుంది. దీని కారణంగా భూమి ఎక్కువగా కంపిస్తుంది. నిర్మాణాలకు ఎక్కువ నష్టం వాటిల్లి, ప్రాణనష్టం జరుగుతుంది. అయితే, లోతైన భూకంపాలతో పోలిస్తే, అవి ఉపరితలానికి చేరుకున్నప్పుడు వాటి శక్తి తగ్గుతుంది. నేపాల్ భూకంపాలకు గురయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్రాంతం. ఇక్కడ భారత్-యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొంటాయి. ఈ ఢీకొనడం వలన తీవ్ర పీడనం, ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది భూకంపం రూపంలో బయటకు వస్తుంది. నేపాల్ కూడా ఒక సబ్‌డక్షన్ జోన్‌లో ఉంది.




ఇక్కడ భారత ప్లేట్-యురేషియన్ ప్లేట్ కింద జారిపోతోంది. భూమి లోపల ఒత్తిడి, పీడనాన్ని మరింత పెంచుతుంది. దీని కారణంగా భూకంపాలు సంభవిస్తాయి.

# రష్యాలో భారత ఎంపీల బృందం పర్యటనలో కలకలం.. మాస్కో ఎయిర్‌పోర్ట్ మూసివేసిన అధికారులు

న్యూఢిల్లీ : అంతర్జాతీయంగా పాకిస్తాన్‌ను ఏకాకిని చేసేందుకు దౌత్య యుద్ధాన్ని మొదలుపెట్టింది భారత్. పాక్ దుశ్చర్యలను ఎండగట్టేందుకు, భారత్ విధానాన్ని వివరించేందుకు అఖిలపక్ష ప్రతినిధి బృందాలు విదేశాలకు పయనమయ్యాయి. వివిధ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ ఎంపీలతో ఏడు బృందాలను ఏర్పాటు చేసింది కేంద్రం. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ఉగ్రవాదులను బయటపెట్టడానికి రష్యా చేరుకున్న భారత ప్రతినిధి బృందం విమానం రాజధాని మాస్కో మీదుగా చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మాస్కోలోకి ప్రవేశించిన వెంటనే, ఉక్రెయిన్ డ్రోన్ దాడిని ప్రారంభించింది. ఉక్రెయిన్ డ్రోన్ దాడి కారణంగా, మాస్కోలోని అన్ని విమానాశ్రయాలలో విమానాల కదలికలు ఆగిపోయాయి. రష్యా తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా, భారత ప్రతినిధి బృందం విమానం చాలా నిమిషాల పాటు గాల్లో చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. చివరికి, గ్రీన్ సిగ్నల్ రావడంతో, విమానం మాస్కోలో ల్యాండ్ అయింది. విమానం ల్యాండ్ అయిన తర్వాత, ఎంపీలందరినీ మాస్కోలోని భారత రాయబారి వినయ్



కుమార్ ఘనంగా స్వాగతించారు. పాకిస్తాన్‌లో పెంచి పోషిస్తున్న ఉగ్రవాదుల గురించి రష్యా ప్రభుత్వానికి, సీనియర్ ఎంపీలకు, అధికారులకు, నిపుణులకు సమాచారం అందించనున్నారు భారత ఎంపీల బృందం. రష్యాతో భారత్‌కు ఇప్పటికే అద్భుతమైన సంబంధాలు ఉన్నాయని కనిమొళి చెప్పారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు ప్రపంచానికి ఎలా ముప్పుగా మారుతున్నారో రష్యాకు మేము చెబుతామన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల డోనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సంభాషణలో మాట్లాడుతూ, వేరే దేశం నుండి ప్రభుత్వ ప్రతినిధి బృందం రష్యాను సందర్శించాలనుకున్నప్పుడల్లా, ఉక్రెయిన్ మాస్కోపై డ్రోన్ దాడిని ప్రారంభిస్తుందని వివరించారు. రష్యాను మిగతా ప్రపంచం నుండి దూరం చేయడానికి ఉక్రెయిన్ ఉద్దేశపూర్వకంగా దాడి చేస్తోంది. ఈ భయం వల్ల ప్రజలు రష్యాకు రావడం మానేయాలని ఉక్రెయిన్ భావిస్తోంది. అయితే మాస్కోలో భారత ఎంపీల ప్రతినిధి బృందం ప్రవేశించిన సమయంలో జరిగిన డ్రోన్ దాడిపై ఉక్రెయిన్ ఎటువంటి స్పందన తెలియజేయలేదు. ఇదిలావుంటే, ఉక్రెయిన్ నుండి డ్రోన్ దాడులు జరుగుతాయనే భయంతో రష్యా 3 విమానాశ్రయాలను మూసివేసిందని ది కీవ్ ఇండిపెండెంట్ తెలిపింది. రష్యాపై ఉక్రెయిన్ పెద్ద సంఖ్యలో డ్రోన్ దాడులు నిర్వహించిందని స్థానిక మీడియా పేర్కొంది. మే 22న మాత్రమే రష్యా 250 కి పైగా ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చివేసింది.

# PM Modi In Bikaner: 'When Sindoor Turns Into Barood, Enemies Are Reduced To Dust'



In his speech in Deshnoke in Bikaner, Rajasthan, on Thursday, Prime Minister Narendra Modi made a strong point on the Indian military's prompt action during Operation Sindoor. He claimed that those who sought to eradicate India's girls' sindoor (vermilion) had been "reduced to dust."Speaking in Hindi, PM Modi declared, "The world has witnessed what happens when sindoor turns into barood (gunpowder)," referring to the country's decisive response against terrorism.He recalled the tragic April 22 terrorist attack in Pahalgam, Jammu and Kashmir, where terrorists targeted women based on their religion. The prime minister said that while the bullets were fired in the Kashmir Valley, the pain was felt by every Indian - all 140 crore citizens. In the wake of the attack, the entire nation united with a shared determination to punish the perpetrators more severely than they could have imagined, he said.PM Modi emphasized that the Indian Armed Forces were given complete operational freedom, which led to a coordinated assault by the Army, Navy, and Air Force. This joint action, he stated, compelled Pakistan to retreat under pressure.He continued by saying that India carried out a lightning-fast and accurate military operation to demolish nine major terror facilities in just 22 minutes, retaliating for the April 22 attack. Recalling his 2019 speech at Churu, Rajasthan, after an earlier airstrike, Modi spoke to the crowd, saying, 'I had sworn then, 'I will not let this nation fall, I will not let it bend down." I reiterate today from Rajasthani soil that those who attempted to eradicate our daughters' vermilion are now nothing more than dust.The prime minister continued his sharp rhetoric, declaring that those who once shed Indian blood have now paid for every drop. "Those who thought India would stay silent are cowering inside their homes. Those who flaunted their weapons now lie buried beneath rubble," he said.He described Operation Sindoor not as a simple retaliation, but as a declaration of India's new strength and resolve. "This is not mere revenge, this is the fierce avatar of a capable India - a new form of justice," he said.PM Modi's speech was met with loud cheers from the gathered crowd, highlighting national unity and pride in India's military capability.

# IndiGo Flight's Plea for Pakistani Airspace Denied During Mid-Air Turbulence



A Delhi-Srinagar IndiGo flight which encountered severe hailstorm turbulence mid-air on Wednesday had sought permission from Pakistani air traffic control to briefly enter Pakistan's airspace to avoid the hazardous weather. However, Lahore ATC denied the request, according to sources cited by PTI on Thursday.Flight 6E 2142, carrying over 220 passengers including a five-member delegation from the Trinamool Congress (TMC), faced sudden and intense turbulence while flying near Amritsar. The pilot, noting the unstable weather conditions, requested a deviation through Pakistani airspace as a safety precaution. This request was refused.

IndiGo Flight s Plea for Pakistani Airspace Denied During Mid-Air Turbulence

Forced to continue on its original path, the aircraft flew through a powerful hailstorm but ultimately landed safely at Srinagar airport. Notably, the aircraft's nose suffered minor damage due to the unexpected hailstorm.The Directorate General of Civil Aviation (DGCA) has launched an investigation into the incident.IndiGo confirmed the safe landing and stated that the flight crew followed all emergency protocols. The plane was promptly inspected on the ground before being cleared for further operations.Among the passengers were prominent TMC MPs Derek O'Brien, Nadimul Haque, Sagarika Ghose, Manas Bhunia, and Mamata Thakur. Sagarika Ghose described the ordeal as a "near-death experience," recalling the panic inside the cabin as people screamed, prayed, and feared for their lives. She also mentioned that the aircraft's nose was damaged during the storm and commended the pilot for his expert handling under pressure.Videos circulating on social media show passengers visibly distressed during the turbulence, with some crying and others clasping their hands in prayer as the plane shook violently. Overhead compartments rattled while passengers gripped their seats tightly.The denial of airspace use comes amid ongoing tensions between India and Pakistan following Operation Sindoor, India's military response to a terror attack in Pahalgam. Both countries continue to restrict each other's airspace-Pakistan remains closed to Indian flights, and India reciprocates by barring Pakistani airlines.

# Give Him Title Of King: Imran Khan Mocks Pakistan Army Chief Munir Over Field Marshal Promotion



Former Pakistani Prime Minister Imran Khan has mocked his Army Chief Asim Munir, who was promoted as Field Marshal, days ago.In 1959, ex-Army general Ayub Khan was the first such officer to be given the honour considered Pakistan's highest military rank.Give Him Title Of King Imran Khan Mocks Pakistan Army Chief Asim Munir After Getting Promoted As Field MarshalIn a post on X, Imran Khan wrote, "MashaAllah, General Asim Munir has been made Field Marshal. Though frankly, it might have been more fitting to give him the title of 'King'; instead - because right now, the country is ruled by the law of the jungle. And in the jungle, there is only one king."Asim Munir reportedly played an instrumental role in jailing Imran Khan and defeating his party Tehreek-e-Insaf, last general elections.

No Deal With Pak Govt: Imran Khan

Imran Khan, who has been in jail since August 2023, has also refuted the claims that he has struck a deal with the ruling party and urged the military to hold talks with him if they truly care about their country."The country is facing external threats, a surge in terrorism, and an economic crisis. We must unite. I have never asked for anything for myself before, nor will I now," he stated. Khan continued, "The ongoing situation reflects the very spirit of democracy is being crushed. When you send the message that the bigger the thief, the higher the office they'll hold - you bury justice. The NAB still holds a case against (President) Asif Zardari's sister involving five apartments registered under employees' names. She is abroad, and no one dares question her. Shahbaz Sharif was accused in PKR 22-billion money laundering case, yet he was made Prime Minister."The Tehreek-e-Insaf chief said that the country's moral and constitutional framework has been utterly destroyed in the past three years.On the other hand, Asim Munir, whose image had taken a toll in the last two years, has now become a "hero" among Pakistanis despite his country suffering a defeat against India in the recent conflict triggered by the Pahalgam terrorist attack on April 22 in Kashmir, Reuters reported."It has made the general stronger than any other previous generals. He is a hero now," Yousuf Nazar, a political commentator, told the English news agency.

# YS Jagan Says He Doesn't Have Money To Run YCP!



Former chief minister of Andhra Pradesh and the President of YSR Congress, which has been relevant in Andhra Pradesh politics for 15 years, YS Jagan shockingly said he doesn't have the adequate money to run his party.This wasn't necessarily a direct statement from Jagan, but instead, an indirect satire on the ongoing Andhra Pradesh liquor scam allegations made against him by the TDP.Asked about the allegations from TDP that Jagan has a lot of money accumulated from the liquor scam, he had a pretty strong and detrimental reaction to the same."Where did all the money go then? Is all the money with Chandrababu now? Or if he has it in some other revenue sources, then please give it to me. I am badly in need of money now, and will use this money to run my YSR Congress party. This is an open request to everyone. I desperately need money and would happily take it from whatever sources it might be." Jagan said on a sarcastic note.The fact that Jagan who promises us to be one of the richest politicians in India and has served as the CM of Andhra Pradesh for five years is now asking for money to run his party.But at the end of the day, this is just another political satire from the former chief minister against Chandrababu, who is actively pursuing the liquor scam case against him.

# Pawan Kalyan In Cinema Theatres, But For A Change!



As we have already seen Pawan Kalyan on the big screen for over a couple of decades now, we are again going to witness something like this but this time, there's a significant change. Kalyan is back on the big screen again, but not for cinema purposes, but instead for political purposes.Incidentally, a hallmark program featuring that APT chief minister was initiated today where he would have told live tele conferences with the common public in Cinema theatres.Incidentally, Kalyan would be appearing on cinema screen as a part of the live teleconference and the public can come and interact with him live here.On that note, Kalyan stated "With the intention of directly involving citizens in the development of villages and understanding their issues first-hand, the Andhra Pradesh Panchayat Raj and Rural Development department had initiated a special program named "Maata - Manthi".As part of this initiative, earlier today, residents of Ravivalasa village in Tekkali constituency, Srikakulam district, were brought to a local theatre in Tekkali. Through a live video conference from the Camp Office, I had an opportunity to personally interact with them to hear out their concerns, suggestions, and developmental needsConcerns that could be resolved immediately were addressed in coordination with the officials present, with necessary approvals given instantly. For matters requiring more time, respective departments were requested to take them up with defined timelines for execution.

# Trump Bans Harvard From Enrolling Foreign Students!



It is already known that the Donald Trump administration in the United States has come with its own set of repercussions and restrictions on several aspects. It has now reached a point where the Trump administration has banned the prestigious Harvard University from enrolling foreign students for the year 2025-26.The latest communication from the Department of Homeland security says that Harvard has been banned from enrolling any foreign students.All universities must comply with Department of Homeland Security requirements, including reporting requirements under the Student and Exchange Visitor Program regulations, to maintain this privilege.As a result of your refusal to comply with multiple requests to provide the Department of Homeland Security pertinent information while perpetuating an unsafe campus environment that is hostile to Jewish students, promotes pro-Hamas sympathies, and employs racist "diversity, equity, and inclusion" policies, you have lost this privilege, the communication from the authorities read.The revocation of the Student and Exchange Visitor Program certification means that Harvard is prohibited from having any aliens on F- or J- nonimmigrant status for the 2025-2026 academic school year. This decertification also means that existing aliens on F- or J- nonimmigrant status must transfer to another university in order to maintain their nonimmigrant status.As a courtesy that Harvard was not legally entitled to, the Acting DHS General Counsel responded on my behalf and afforded Harvard another opportunity to comply. Harvard again provided an insufficient response.Consequences must follow to send a clear signal to Harvard and all universities that want to enjoy the privilege of enrolling foreign students, that the Trump Administration will enforce the law and root out the evils of anti-Americanism and antisemitism in society and campuses, it has further been communicated.

# What A Stat! AP/TG GDP Bigger Than Entire Pakistan?




India's neighbouring nation, Pakistan is known for its provocative and problematic attitude towards our country. The recent terror incident that happened in Pahalgam, which subsequently substantiated the Operation Sindoor is indicative of the prevailing situation.While we have this on one side, there is this one interesting statistic that is blowing up the mind, and they have something to do with the GDP of Pakistan when compared to that of two Telugu states in India.As it turns out the combined GDP of Andhra Pradesh and Telangana itself is marginally bigger than the lower of GDP of Pakistan as a country.As of the fiscal year 2023-24, Andhra Pradesh has achieved a Gross State Domestic Product (GSDP) of approximately £15.4 lakh crore, which is about US$180 billion. This marks a significant increase from & 5.05 lakh crore in 2014-15, reflecting a growth of nearly 197% over a decade.On the other hand, we have Telangana, which coincidentally also has a GDP of $180 billion. This way, the cumulative GDP of Andhra Pradesh and Telangana, it itself is amounting to $360 billion.The interesting thing here is that the cumulative GDP of the two Telugu states itself is bigger than the overall GDP of Pakistan as a country, which happens to be around $338 billion.Well, Pakistan is obviously liking behind the financial resources and the overall development index, it is strange for them to pick up a fight with India occasionally.

# What A Disaster! Is He The Costliest Mistake Of IPL?



It is a famous tradition in the IPL for young and talented players to fetch a huge amount of money in the mega auction that happened once in a while. We observed something like this in this year's edition of the IPL in the form of the mega acquisition of Rishab Pant by Lucknow Super Giants.Rishabh Pant turned out to be the costliest player in the history of IPL Lucknow spent a shocking rupees 27 crore on him. With such a huge pricetag on him, the expectation was that Pant would deliver beyond expectations.However, the reality has turned out to be a completely different case as Pant has hardly scored 150 runs in the 13 games that he had played in the league stage till now. This has been one of the worst batting performances from Rishabh in his IPL career, and its shockingly came after his record breaking move to Lucknow franchise.Pant is generally a very talented wicket-keeper and batsman, so the expectation was that he would be a substantial fit for the Lucknow franchise for the future. For the exact opposite turned out to be the case, as he has become more of a burden than a quality player for the team.On top of the poor batting performance that he had put up this year, it must also be noted that his captain he has been very poor as Lucknow had been eliminated from the tournament fairly early.After the Lucknow franchise placed so much trust and financial aspect into Rishabh Pant, the results have been very poor and it has to be seen if they would be enhanced at least next year.










# టీమిండియాకు బ్యాడ్ న్యూస్.. ఆ మ్యాచ్‌లకు బుమ్రా దూరం!



ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) శనివారం ప్రకటించనుంది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడిన ఆటగాళ్లలో చాలా మంది ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికవ్వనున్నారు. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత్–ఏ తరఫున ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తున్న కుర్రాళ్లలో కూడా కొంతమందికి సీనియర్ టీమ్‌లో చోటు దక్కనుంది.

**మూడు టెస్ట్‌లకే బుమ్రా..**

భారత పేస్ విభాగాన్ని జస్‌ప్రీత్ బుమ్రా నడిపించనున్నాడు. అయితే టీమ్ సెలెక్షన్‌కు ముందు బుమ్రా.. బీసీసీఐకి బ్యాడ్ న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో తాను ఐదు టెస్ట్‌లు ఆడలేనని బుమ్రా బీసీసీఐకి సమాచారం ఇచ్చాడని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మూడు టెస్ట్‌ల కంటే ఎక్కువ ఆడలేనని, అందుకు తన శరీరం సహకరించదని బుమ్రా.. సెలెక్టర్లకు స్పష్టం చేసినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడి వెన్ను గాయానికి గురయ్యాడు. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గాయపడిన అతను సుదీర్ఘ కాలం జట్టుకు దూరమయ్యాడు. మళ్లీ ఐపీఎల్ 2025తోనే రీఎంట్రీ ఇచ్చాడు.

**కెప్టెన్‌గా సత్తా చాటినా..**

వెన్ను నొప్పి నేపథ్యంలోనే జస్‌ప్రీత్ బుమ్రాను టీమిండియా లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటికే బుమ్రా పలుసార్లు వెన్ను గాయానికి గురయ్యాడు. బుమ్రా గత మూడేళ్లుగా టెస్ట్‌ల్లో రోహిత్ శర్మకు డిప్యూటిగా వ్యవహరించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హిట్ మ్యాన్ గైర్హాజరీలో జట్టును నడిపించి అద్భుత విజయాన్ని కూడా అందించాడు. బౌలింగ్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు.

**కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్..?**

టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇప్పటికే పలు నివేదికలు వెలువడ్డాయి. అయితే శుభ్‌మన్ గిల్ ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌లో లీడర్‌షిప్ గ్రూప్‌లో లేడు. కానీ టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం జింబాబ్వే పర్యటనలో తొలిసారి టీ20 ఫార్మాట్‌లో టీమిండియాను నడిపించాడు. శ్రీలంక పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించాడు. టెస్ట్‌ల్లో గిల్ కెప్టెన్‌గా ఎంపికైతే రిషభ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ దక్కే అవకాశాలు ఉన్నాయి. 2018 నుంచి రిషభ్ పంత్ టెస్ట్‌ల్లో రెగ్యులర్‌గా ఆడుతున్నాడు.

# లక్నో జట్టును వీడటంపై రిషభ్ పంత్ ఏమన్నాడంటే..?

ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ దారుణంగా విఫలమయ్యాడు. రూ. 27 కోట్ల ఆల్‌టైమ్ రికార్డ్ ధరకు రిషభ్ పంత్‌ను లక్నో కొనుగోలు చేయగా.. అతను మాత్రం 12 మ్యాచ్‌ల్లో కేవలం 135 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్‌రేట్ కూడా 100 లోపే ఉండటం గమనార్హం. హైప్రైజ్ ట్యాగ్ ఒత్తిడో ఏమో తెలియదు కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా పంత్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం కారణంగా లక్నో సూపర్ జెయింట్స్ ప్లే ఆఫ్స్ చేరకుండా ఇంటి బాట పట్టింది. ఈ క్రమంలోనే రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ వదిలేస్తుందనే వార్తలు తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా రిషభ్ పంత్ ఆటతీరుపై లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా అసంతృప్తిగా ఉన్నాడని, అతన్ని తదుపరి సీజన్‌లో కొనసాగించే ఉద్దేశం లేదని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. రిషభ్ పంత్‌కు రూ. 27 కోట్లు అనవసరమని కూడా లక్నో భావిస్తుందని ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై రిషభ్ పంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇవన్నీ ఫేక్ వార్తలని ఎక్స్ వేదికగా మండిపడ్డాడు.'ఫేక్ న్యూస్ కంటెంట్‌కు ఎక్కువ వ్యూస్ వస్తాయని నేను అర్థం చేసుకోగలను. కానీ ప్రతీదానితో నకిలీ వార్తలను సృష్టించవద్దు. ఒక ఎజెండాతో రాసే తప్పుడు వార్తల కంటే కొంచెం వివేకంతో నిజమైన వార్తలను ప్రచురించండి. సోషల్ మీడియాలో కాస్త బాధ్యతాయుతంగా, తెలివిగా ప్రవర్తించండి.'అని రిషభ్ పంత్ ట్వీట్ చేశాడు.గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 235 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(64 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 117) సెంచరీతో చెలరేగగా.. నికోలస్ పూరన్(27 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 56 నాటౌట్) హాఫ్ సెంచరీ సాధించాడు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, సాయి కిషోర్ చెరో వికెట్ తీసారు.అనంతరం గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 202 పరుగులు చేసి ఓటమిపాలైంది. షారుఖ్ ఖాన్(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 57) హాఫ్ సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది. శుభ్‌మన్ గిల్(20 బంతుల్లో 7 ఫోర్లతో 35), షెర్ఫెన్ రూథర్‌ఫోర్డ్(22 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 38) రాణించాడు. లక్నో బౌలర్లలో విల్ ఓ రూర్క్(3/27) మూడు వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్(2/51), ఆయుష్ బదోని(2/4) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆకాశ్ సింగ్‌కు ఓ వికెట్ దక్కింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న లక్నో.. ఓదార్పు విజయాన్నందుకుంది.

# ఉన్న ఒక్కటి కూడా డౌటేనా..?



కెరీర్ ఫామ్ లో ఉన్నప్పుడు వద్దన్నా సరే ఛాన్స్ లు వస్తాయి. కాస్త గ్రాఫ్ పడిపోతే మాత్రం చేతిదాకా వచ్చిన అవకాశం కూడా చేజారుతుంది. ఇలాంటివి ఇంతకుముందు చాలా మందికి జరిగాయి ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. ఐతే ప్రస్తుతం ఇదే బుట్ట బొమ్మ పూజా హెగ్దే విషయంలో రిపీట్ అవుతుంది. టాలీవుడ్ లో వరుస స్టార్ సినిమాలతో దూసుకెళ్తున్న అమ్మడు ఎందుకో సడెన్ గా డ్రాప్ అయిపోయింది.ప్రభాస్ తో రాధే శ్యామ్ చేసిన అమ్మడు ఆ నెక్స్ట్ మహేష్ తో గుంటూరు కారం ఛాన్స్ కూడా అందుకున్నట్టే అనిపించగా సినిమా నుంచి మధ్యలో తప్పుకుంది. ఆ తర్వాత ఒక్కటంటే ఒక్క ఛాన్స్ పూజా హెగ్దేకి ఇవ్వలేదు. ఈమధ్య అమ్మడు రెట్రో సినిమా ప్రమోషన్స్ లో పూజా హెగ్దే ఒక తెలుగు సినిమా చేస్తున్నట్టు వెల్లడించింది. ఐతే ఆ టీం అఫీషియల్ గా అనౌన్స్ చేసే దాకా వెయిట్ చేయాలని అన్నది.ఐతే తెలుస్తున్న సమాచారం ప్రకారం ఇప్పుడు ఆ ప్రాజెక్ట్ నుంచి పూజా హెగ్దేని తప్పించారని టాక్. సూర్య సినిమాలో ఆమె నటించినా సరే పెద్దగా ఇంపాక్ట్ క్రియేట్ చేయలేదు. ప్రస్తుతం పూజా హెగ్దే మీద ఆడియన్స్ అంత ఇంట్రెస్ట్ గా లేరన్నట్టుగా చెబుతున్నారు. అందుకే వచ్చిన ఆ ఒక్క ఛాన్స్ కూడా ఆమె నుంచి చేజారిందని అంటున్నారు. ఐతే అది నిజమా కాదా అన్నది మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశాక తెలుస్తుంది.ఏది ఏమైన పూజా బేబ్ కి టఫ్ టైం నడుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అటు బాలీవుడ్ లో కూడా అమ్మడు సినిమాలైతే చేస్తుంది కానీ ఏ ఒక్కటి సరైన సక్సెస్ ఇవ్వట్లేదు. ప్రస్తుతం అమ్మడు వరుణ్ ధావన్ తో సినిమాకు రెడీ అవుతుంది. కనీసం సౌత్ లో ఎలాగు లక్ కలిసి రావట్లేదు కాబట్టి అమ్మడికి బాలీవుడ్ లో అయినా సక్సెస్ ఫేజ్ మొదలవుతుందేమో చూడాలి. పూజా హెగ్దే మాత్రం సౌత్ సినిమాల మీద తన ప్రేమను చూపిస్తూనే ఉంది. కానీ ఇక్కడ ఛాన్స్ లు మాత్రం అంత ఈజీగా రావట్లేదు. ఐతే టాలీవుడ్ లో ఉన్న పూజా ఫ్యాన్స్ మాత్రం ఆమె ఇక్కడ సినిమాలు చేయాలని కోరుతున్నారు. ఛాన్స్ రానిది ఆమె కూడా ఏం చేయలేదు కాబట్టి సో వెయిటింగ్ తప్పదని చెప్పొచ్చు.

# అనుష్క అలా డిసైడ్ అయితే వాళ్లకి పండగే..!



స్వీటీ అనుష్క సినిమాలకు గ్యాప్ ఇవ్వడం వల్ల ఆమె ఫ్యాన్స్ అంతా కూడా ఆమెను ఎంతో మిస్ అయ్యారు. నిశ్శబ్ధం తర్వాత కెరీర్ లో కూడా సైలెన్స్ మెయింటైన్ చేస్తూ వచ్చిన అనుష్క 3 ఏళ్ల గ్యాప్ తర్వాత నవీన్ పొలిశెట్టితో మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా చేసింది. ఆ సినిమాలో అనుష్కని చూసి తెలుగు ఆడియన్స్ ఖుషి అయ్యారు. ఇక ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ కాబట్టి స్వీటీ ఫ్యాన్స్ అయితే ఆమెను చూసేందుకే రిపీటెడ్ గా సినిమాకు వెళ్లారు. ఐతే ఆ సినిమా తర్వాత మళ్లీ కథల ఎంపికలో లేట్ చేసింది అనుష్క.ఫైనల్ గా క్రిష్ డైరెక్షన్ లో ఘాటితో రాబోతుంది. ఈ సినిమా ఈపాటికి రిలీజ్ అవ్వాల్సింది కానీ ఇంకా షూటింగ్ పూర్తి కాలేదని వాయిదా వేశారు. అనుష్క ఘాటి రిలీజ్ ఎప్పుడు అన్నది క్లారిటీ రాలేదు. క్రిష్ కూడా ఘాటి విషయం లో సైలెంట్ గా ఉంటున్నాడు. ఇదిలా ఉంటే తనపై ఫ్యాన్స్ చూపిస్తున్న ఈ ప్రేమని దృష్టిలో ఉంచుకుని అనుష్క ఒక క్రేజీ డెసిషన్ తీసుకుందని తెలుస్తుంది.ఇక మీదట కెరీర్ లో గ్యాప్ తీసుకోకూడదని అనుష్క నిర్ణయం తీసుకుందని తెలుస్తుంది. అంతేకాదు ఒకప్పటిలా కమర్షియల్ సినిమాల్లో కూడా ఆమె నటించాలని అనుకుంటుందట. అనుష్క కమర్షియల్ సినిమాలు చేయాలని అనుకుంటే మాత్రం ఆమెకు వరుస ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు. కమర్షియల్ సినిమాలు చేస్తూనే అనుష్క ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతో స్టార్ ఇమేజ్ సంపాదించింది.అనుష్క తిరిగి మళ్లీ కమర్షియల్ సినిమాలు చేస్తే మాత్రం మిగతా హీరోయిన్స్ కి గట్టి షాకే తగిలే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. అనుష్క ఘాటి రిలీజ్ తర్వాత పెద్దగా గ్యాప్ తీసుకోకుండానే మరో సినిమా చేయాలని అనుకుంటుందట. ప్రభాస్ తో మరోసారి అనుష్క జత కడితే చూడాలని ఫ్యాన్స్ అంతా ఎదురుచూస్తున్నారు. ఐతే ఆ కాంబినేషన్ కుదరలాంటే అలాంటి ఒక కథ సెట్ అవ్వాలి. ప్రభాస్ మాత్రమే కాదు అనుష్క తను చేసిన మిగతా స్టార్స్ అందరితో కలిసి చేస్తే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే అని చెప్పొచ్చు. మరి కెరీర్ పట్ల అనుష్క నిజంగానే సీరియస్ గా ఆలోచిస్తుందా లేదా మళ్లీ గ్యాప్ తీసుకునే ఆలోచనలో ఉందా అన్నది తెలియాల్సి ఉంది. ఘాటి రిలీజ్ ప్రమోషన్స్ టైంలో అనుష్కని ఫ్యాన్స్ కూడా వరుస సినిమాలు చేయాలని రిక్వెస్ట్ చేయాలని ఫిక్స్ అయ్యారు.

# కూలి కోసం నాగ్ రిస్కు తీసుకుంటాడా?



లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన సూపర్‌స్టార్ రజనీకాంత్ మూవీ కూలి ఆగస్టు 14న థియేటర్లలోకి రానుంది. బిగ్ బడ్జెట్, మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సినిమా గోల్డ్ స్మగ్లింగ్ నేపథ్యంతో యూనివర్స్‌ను తయారు చేస్తోంది. టీజర్‌ను త్వరలో రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే తమిళనాడులో హైప్ బీట్స్ మామూలుగా లేవు. అదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమాకి మంచి బజ్ ఏర్పడుతోంది. దీనికి కారణం.. ఈ సినిమాలో కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నారన్న విషయం.తెలుగు రైట్స్ విషయంలో నాగ్ ముందుకొచ్చినట్టు సమాచారం. ఇటీవల విడుదలైన లుక్‌కు మంచి స్పందన రావడంతో, తెలుగులో కూడా ఈ సినిమాకు డిమాండ్ పెరిగింది. ఇప్పటికే నాగ వంశీ, మైత్రీ మూవీ మేకర్స్, దిల్ రాజు వంటి ప్రముఖ నిర్మాతలు కూడా రైట్స్ కోసం కూలి నిర్మాతలతో టచ్‌లో ఉన్నారు. అయితే నాగార్జున స్వయంగా నిర్మాతలతో మాట్లాడి ఈ రైట్స్ కోసం ప్రయత్నిస్తున్నారట.చెన్నై వర్గాల సమాచారం ప్రకారం నిర్మాత తెలుగు రైట్స్ ధరను 40 కోట్లుగా కోరుతున్నారని టాక్. కానీ నాగ్ మాత్రం 35 కోట్లు లోపల డీల్‌ను ముగించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. నాగార్జున సాధారణంగా బిజినెస్ విషయంలో చాలా ప్రాక్టికల్. తమిళ డబ్ సినిమాలకు తెలుగులో కలిసొచ్చే సందర్భాలు చాలా తక్కువ. గతంలో చాలానే రిస్క్ తీసుకున్న డీల్‌లు డిస్ట్రిబ్యూటర్లను దెబ్బతీశాయి.ఇటీవలి కాలంలో కూడా అధిక ధరలకు తీసుకున్న తమిళ సినిమాలు పెద్దగా లాభాలు ఇవ్వలేదు. ఒకవేళ కూలికి పాజిటివ్ టాక్ రావాలంటే, భారీ ప్రమోషన్స్, స్పెషల్ మౌత్ టాక్ తప్పనిసరి. అందుకే నాగ్ ఈ డీల్‌లో ఎంత వరకూ ముందుకెళ్తారన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు మిగతా బయ్యర్ల పోటీతో ఈ డీల్ మరింత హీట్ పెరుగుతోంది. సన్ పిక్చర్స్ స్థాయిని బట్టి చూస్తే డిమాండ్ అధికమే కానీ, డబ్బు పెట్టేవారు మాత్రం లెక్కలతో అడుగేస్తున్నారు.యాక్షన్, గ్లామర్, మ్యూజిక్, స్టార్ కాస్ట్ అన్నదానిపై పూర్తి నమ్మకంతోనే నాగార్జున ఈ సినిమాతో బిజినెస్ చేయాలని అనునుకుంటున్నారట. అదే జరిగితే, ఈ ప్రాజెక్ట్ ఆయన డిస్ట్రిబ్యూషన్ కెరీర్‌లో మరో మెరుగైన అడుగు కావచ్చు. అయితే ఇది రిస్క్ డీల్ అనే అభిప్రాయం మాత్రం ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తోంది. ఏదేమైనా కూలి రిలీజ్ డేట్ దగ్గరపడుతున్నకొద్దీ తెలుగులో ఎవరికి ఈ డీల్ దక్కుతుందన్న ఉత్కంఠ పెరుగుతోంది. నాగ్ ముందస్తుగా గేమ్‌లోకి దిగి తన పాత్రకి మార్కెట్ వాల్యూ చూపించగలిగితే, ఇది ఆఖరికి మంచి వ్యూహంగా నిలవొచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM